తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
శనివారం, జనవరి 31, 2026 | సంపుటి-2 సంచిక-42 పేజీలు-12
The Largest Readers Local Digital Daily

# రామాయంపేట కాంగ్రెస్ కు బిగ్ షాక్

- బీఆర్ఎస్ గూటికి సీనియర్ నేత చౌదరి సుప్రభాత్ రావు
- మున్సిపల్ ఎన్నికల వేళ హస్తం పార్టీకి గట్టి ఎదురుదెబ్బ
- కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి హరీష్ రావు
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అడ్రస్ గల్లంతవ్వడం ఖాయం: మాజీ మంత్రి హరీష్ రావు

4








# జంప్ జిలానీల హవా

## అసంతృప్తులకు గాలం వేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్

వివిధ పార్టీల నుంచి టిక్కెట్లు దక్కని అసంతృప్త వాదులకు మిగతా పార్టీలు గాలం వేస్తున్నాయి. టిక్కెట్లు ఇస్తామంటూ ఆఫర్ చేస్తూ తమ పార్టీల్లోకి లాగుతున్నాయి. మునిసిపల్ ఎన్నికల సందర్భంగా వివిధ పార్టీల్లోకి వలసలు రోజు రోజుకూ తీవ్రతరం అవుతుండగా, బీ ఫాంలు చేతికి వచ్చే వరకు ఎవరు ఏ పార్టీ అభ్యర్థులో తెలియని పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇప్పటికే నామినేషన్ ప్రక్రియ 28న ప్రారంభమై శుక్రవారం నాటికి ముగిసింది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్,బీజేపీ, బీఆర్ఎస్ పూర్తిస్థాయిలో తమ అభ్యర్థులను ప్రకటించలేదు.కొందరినే ప్రకటించారు. ఎన్నికల బరిలో నిలిచే సమర్థవంతమైన అభ్యర్థులు లేకపోవడంతో అధికార కాంగ్రెస్ లో నిరాశకు గురైన వారికి ఆయా పార్టీలు టిక్కెట్లు ఇస్తామంటూ ఆహ్వానాలు పలుకుతున్నాయి. ఇదే మాదిరిగా బీఆర్ఎస్ కు చెందిన కొందరు గెలుపు గుర్రాలను కాంగ్రెస్ పార్టీ సైతం ఆకర్శించింది. జిల్లా వ్యాప్తం గా మున్సిపాలిటీ ఎన్నికలు జరుగనున్న మెదక్, రామాయంపేట, తూప్రాన్, నర్సాపూర్ మున్సిపాలిటీల్లో ఈ వలస రాజకీయాలు చోటు చేసుకుంటుండగా,మెదక్, రామాయంపేట మున్సిపాటిల్లో ఈ పరిస్థితులు అధికంగా ఉన్నాయి.

మెదక్ ప్రతినిధి, (సిరి న్యూస్)

- ఆఫర్లు ఇస్తున్న ఆయా పార్టీలు
- రోజు రోజుకూ పెరుగుతున్న వలసలు
- పార్టీ సిద్ధాంతాలు గాలికి వదిలేస్తున్న వైనం
- వలసలను ప్రోత్సహిస్తున్న ప్రధాన పార్టీలు

3









### మెదక్ బల్దియాపై ఎగిరేది బిఆర్ఎస్ జెండానే

- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి
- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి
- మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ లో భారీ చేరికలు

5

పోటాపోటీగా ముగిసిన

### నామినేషన్ల పర్వం

- బీ ఫామ్ ఎవరిని వరిస్తుందో తెలియదు నామినేషన్ వేసిన అభ్యర్థులు
- అప్పుడే ప్రచారం కొనసాగిస్తున్న అభ్యర్థులు
- ప్రతి పార్టీలో పోటీ పడుతున్న రెబల్స్

5






### నర్సాపూర్ చైర్మన్ పీఠం కైవసం చేసుకుంటాం

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

4

### తప్పులు లేకుండా నామినేషన్ ప్రక్రియ

- నామినేషన్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి
- రామాయంపేటలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



రామాయంపేట, (సిరి న్యూస్) : నామినేషన్ దరఖాస్తుల్లో తప్పులు లేకుండా నింపాలని, నామినేషన్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, మున్సిపల్ నామినేషన్ల ప్రక్రియ సమర్థవంతంగా జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు.

2

# తప్పులు లేకుండా నామినేషన్ ప్రక్రియ



▪ నామినేషన్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి
▪ రామాయంపేటలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**రామాయంపేట, జనవరి 30 (సిరి న్యూస్) :** నామినేషన్ దరఖాస్తుల్లో తప్పులు లేకుండా నింపాలని, నామినేషన్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, మున్సిపల్ నామినేషన్ల ప్రక్రియ సమర్థవంతంగా జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. రామాయంపేట మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ప్రక్రియను శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో సాధారణ పరిశీలకులు రవి కిరణ్ గారితో కలిసి పరిశీలించారు. నామినేషన్ పత్రాలను, వివిధ రిజిస్టర్లను పరిశీలించారు. ఎన్నికల సిబ్బందికి పలు సలహాలు సూచనలు అందించారు. ఎన్ని వార్డు లు ఉన్నాయి? ఎన్ని నామినేషన్ వచ్చాయని ? సాధారణ పరిశీలకులు ఎన్నికల సిబ్బందిని



అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. తప్పులు లేకుండా నామినేషన్ ప్రక్రియ జరగాలని, నామినేషన్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తీసుకోవాలని,మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఎన్నికల సంఘం నియమ నిబంధనలలు. తూచా తప్పకుండా అనుసరించి నామినేషన్ ప్రక్రియ కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దేవేందర్ తదితరులు ఉన్నారు.



## రహదారుల పెండింగ్ పనులు పూర్తి చేయాలి

▪ రోడ్డు ప్రమాదాలను నివారించాలి
▪ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జనవరి 30(సిరిన్యూస్) :

రహదారుల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేసి, రోడ్డు ప్రమాదాలను నివారించాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో రహదారుల అధికారులు, పోలీస్ అధికారులు ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. రహదారుల పెండింగ్ పనులు పూర్తి చేసి రోడ్డు ప్రమాదాలను నివారించాలనీ, గుంతలు పూర్చాలని,రోడ్లపై సి సి కెమెరాలు,సిగ్నల్స్,సైన్ బోర్డు లు, యుటర్నింగ్ పాయింట్స్, సోలార్ బల్బులు, లాంటి మొదలగు పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు.




## మహిళల భద్రతకే భరోసా కేంద్రం

▪ పోక్సో కేసులపై ప్రత్యేక దృష్టి
▪ అదనపు ఎస్పీ.మహేందర్

**మెదక్ జనవరి 30(సిరిన్యూస్) :** నెలవారి తనిఖీల్లో భాగంగా శుక్రవారం మెదక్ లోని భరోసా కేంద్రాన్ని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, భరోసా కేంద్రం తెలంగాణ మహిళా పోలీస్ భద్రతా విభాగం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం సమర్థవంతంగా పనిచేస్తోందని తెలిపారు. భరోసా కేంద్రం పూర్తిగా మహిళల, పిల్లల సంక్షేమానికి, ముఖ్యంగా పోక్సో కేసులపై ప్రత్యేక దృష్టితో పని చేస్తోందన్నారు. బాధితులకు రక్షణ, సహాయం, పునరావాసం, అలాగే సంపూర్ణ న్యాయ సహాయం అందించడమే భరోసా కేంద్రం ప్రధాన బాధ్యత అని, ఎఫ్ఐ ఆర్ దశ నుంచి తీర్పు వచ్చే వరకు బాధితులకు మరియు వారి కుటుంబాలకు లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ శ్వేత సంపూర్ణ న్యాయ సహాయం అందిస్తున్నారని, బాధితుల కోసం ప్రభుత్వ పరిహారం అందేలా కూడా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా న్యాయ సహాయంతో పాటు కౌన్సిలింగ్ థెరపీ, అవసరమైన సందర్భాల్లో వైద్య సహాయం కూడా అందించబడుతోందని, తనిఖీ సమయంలో రిజిస్టర్లు, న్యాయ సమాచారాన్ని సమీక్షించారు. దర్యాప్తులో ఉన్న లోపాలు, బాధితుల ఫిర్యాదులు,వారు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఫాలోఅప్ కౌన్సిలింగ్, కోర్టు విచారణలు, మరియు సెక్షన్ 180 బిఎన్ఎస్ఎస్ ప్రకారం వాంగ్మూలాల నమోదు పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కౌన్సిలింగ్ గది బాధితులకు సురక్షితంగా, అనుకూలంగా ఏర్పాటుచేసిన వాతావరణాన్ని అదనపు ఎస్పీ అభినందించారు. భరోసా బృందం అంకితభావంతో విధులు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సౌమ్య, లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ శ్వేత, సపోర్ట్ పర్సన్ భార్గవి,నర్స్ సౌందర్య, రిసెప్షనిస్ట్ శ్రీలత, మరియు డీఈఓ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలి

▪ నామినేషన్ కేంద్రాల వద్ద బందోబస్తు పరిశీలించిన జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస రావు

**రామాయంపేట, జనవరి 30 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు మున్సిపల్ ఎన్నికల మూడవ రోజు నామినేషన్ ప్రక్రియ సందర్భంగా రామాయంపేట్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బందోబస్తును పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మెదక్ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల పరిధిలో 75 వార్డులకు 150 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో అందులో 21 సమస్యాత్మక ప్రాంగణాలను గుర్తించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 4 ఎస్ఎస్ టీలు, 4 ఎఫ్ ఎస్ టీలు తనిఖీలు చేపడుతున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో సుమారు 500 మంది పోలీసు సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలతో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎవరైనా ఎన్నికల సమయంలో కావాలని సమస్యలు సృష్టించేందుకు ప్రయత్నిస్తే, వారిపై నాన్ బైలబుల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. అదేవిధంగా రామాయంపేటలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును కూడా పరిశీలించారు. డబ్బు, మద్యం, బహుమతుల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయడం చట్టవిరుద్ధమని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. అక్రమంగా మద్యం విక్రయం, పంపిణీ చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు చెప్పడుతామని తెలిపారు. ఎన్నికల సమయంలో అధికారుల లిఖితపూర్వక అనుమతి లేకుండా ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, అలాగే మైక్ సెట్లు లేదా శబ్ద కాలుష్యం కలిగించే పరికరాలు వినియోగించరాదని స్పష్టం చేశారు. రూ.50,000/-కంటే ఎక్కువ నగదు తరలించాలంటే తప్పనిసరిగా సరైన ఆధారాలు చూపించాలని, లేకపోతే నగదు సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. సోషల్ మీడియా వేదికగా తప్పుడు వార్తలు, రెచ్చగొట్టే సందేశాలు, ద్వేషపూరిత వ్యాఖ్యలు ప్రచారం చేస్తే సైబర్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో అల్లర్లు సృష్టించే అవకాశం ఉన్నవారు, గతంలో నేర చరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీ షీటర్లను ముందుగానే గుర్తించి, సుమారు 1200 మందిపై ముందస్తుగా బైండోవర్ చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్ బీ ఇన్ స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎస్ ఐలు బాలరాజ్, రాజేష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.









# జంప్ జిలానీల హవా

## అసంతృప్తులకు గాలం వేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్

- ఆఫర్లు ఇస్తున్న ఆయా పార్టీలు
- రోజు రోజుకూ పెరుగుతున్న వలసలు
- పార్టీ సిద్ధాంతాలు గాలికి వదిలేస్తున్న వైనం
- వలసలను ప్రోత్సహిస్తున్న ప్రధాన పార్టీలు

**మెదక్ ప్రతినిధి:జనవరి 30(సిరి న్యూస్) : వివిధ పార్టీల నుంచి టిక్కెట్లు దక్కని అసంతృప్త వాదులకు మిగతా పార్టీలు గాలం వేస్తున్నాయి. టిక్కెట్లు ఇస్తామంటూ ఆఫర్ చేస్తూ తమ పార్టీల్లోకి లాగుతున్నాయి. మునిసిపల్ ఎన్నికల సందర్భంగా వివిధ పార్టీల్లోకి వలసలు రోజు రోజుకూ తీవ్రతరం అవుతుండగా, బీ ఫాంలు చేతికి వచ్చే వరకు ఎవరు ఏ పార్టీ అభ్యర్థులో తెలియని పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇప్పటికే నామినేషన్ ప్రక్రియ 28న ప్రారంభమై శుక్రవారం నాటికి ముగిసింది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్,బీజేపీ, బీఆర్ఎస్ పూర్తిస్థాయిలో తమ అభ్యర్థులను ప్రకటించలేదు.కొందరినే ప్రకటించారు. ఎన్నికల బరిలో నిలిచే సమర్థవంతమైన అభ్యర్థులు లేకపోవడంతో అధికార కాంగ్రెస్ లో నిరాశకు గురైన వారికి ఆయా పార్టీలు టిక్కెట్లు ఇస్తామంటూ ఆహ్వానాలు పలుకుతున్నాయి. ఇదే మాదిరిగా బీఆర్ఎస్ కు చెందిన కొందరు గెలుపు గుర్రాలను కాంగ్రెస్ పార్టీ సైతం ఆకర్శించింది. జిల్లా వ్యాప్తంగా మున్సిపాలిటీ ఎన్నికలు జరుగునున్న మెదక్, రామాయంపేట, తూప్రాన్, నర్సాపూర్ మున్సిపాలిటీల్లో ఈ వలస రాజకీయాలు చోటు చేసుకుంటుండగా,మెదక్, రామాయంపేట మున్సిపాటిల్లో ఈ పరిస్థితులు అధికంగా ఉన్నాయి.**

### సిద్ధాంతాలు గాలికి.

మునిసిపల్ ఎన్నికలను పురస్కరించుకొని కేవలం బరిలో నిలవడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ద్వితీయ శ్రేణి నాయకుల వైఖరి తెలియజేస్తోంది. ఎలాగైనా టిక్కెట్లు తెచ్చుకోవాలనే పట్టుదలతో అంత వరకు పనిచేసిన పార్టీని వదిలి, ఇతర పార్టీల్లోకి వలస వెళ్తున్నారు. దశాబ్దాల కాలంగా ఒకే పార్టీలో పని చేసిన వారు కూడా చివరి నిమిషంలో టిక్కెట్లు రాని కారణంగా పార్టీల సిద్ధాంతాలను గాలికి వదిలేసి, మరో పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. మునిసిపల్ ఎన్నికలను పురస్కరించుకొని ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల ముఖ్య నాయకులు అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇస్తున్నారు. కొన్ని చోట్లా తమ పార్టీకి ప్రజాదారణ లేని వార్డుల్లో ఇతర పార్టీల నుంచి డంప్ చేసుకోవడానికి వెనకాడటం లేదు. జిల్లాలోని అన్ని మునిసిపాలిటీలను కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో అధికార కాంగ్రెస్ నాయకులు ఉండగా, అధికార పార్టీతో సమానంగా సీట్లు సాధించాలనే తపనతో ప్రధాన ప్రతి పక్షమైన బిఆర్ఎస్ తో పాటు బీజేపీ పార్టీలు ఉన్నాయి. దీంతో ఎన్నికల్లో గెలవగలిగే వారి కోసం వెతుకుతున్నాయి. ఈ క్రమం లోనే ఇతర పార్టీల నుంచి వలసలను ప్రోత్సహిస్తున్నా యి. దీంతో తమ పబ్బం గడుపుకోవడానికి ప్రజల్లో పట్టున్న నాయకులు అవలీలగా పార్టీలు మారుతున్నారు. జిల్లాలోని మిగతా మునిసిపాలిటీలతో పోల్చితే మెదక్ మున్సిపాలిటీ లో జంప్



జిలానీల హవా జోరుగా సాగుతుందన్న ప్రచారం సాగుతోంది. ఇదిలా ఉండగా ఎన్నికల అనంతరం జంప్ జలానీలంతా అధికారం చేప ట్టిన పార్టీలోకి తిరిగి వెళ్లడం ఖాయమన్న అభిప్రాయాలు కూడా వ్యక్తమతున్నాయి. కాంగ్రెస్ పార్టీ విషయానికి వస్తే టిక్కెట్లు లభించని వారిని ఎమ్మెల్యే, ఇంచార్జీ లు బుజ్జగిస్తున్నా... పలువురు ఆశావహులు ససేమిరా అంటున్నట్లు తెలుస్తోంది. మెదక్, రామాయంపేట మున్సిపాలిటీల్లో అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా టిక్కెట్లు కేటాయిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే హన్మంతా రావు లు టిక్కెట్లు ఆశించి భంగపడ్డ వారిని బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. కొందరు టిక్కెట్లు దక్కిని వారికి ఆయన కోఆప్షన్ సభ్యునిగా, నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం ఇస్తానని చెబుతున్నట్లు తెలుస్తోంది. అయినా వినిపించుకోని ఆశావహులు పలువురు ఇతర పార్టీల్లో చేరు తుండటం గమనార్హం.

### ముగిసిన నామినేషన్ల పర్వం

మునిసిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప ర్వం శుక్రవారంతో ముగిసింది.. ఈ నెల 28 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం



కాగా రెండు రోజుల్లో నత్తనడక సాగిన నామి నేషన్ దాఖలు ప్రక్రియ చివరి రోజు ఊపందుకుంది మెదక్ జిల్లా వ్యాప్తంగా 75 వార్డులకు గాను 668 నామినేషన్లు దాఖలయ్యాయి. జిల్లాలోని ఎన్నికలు జరుగను న్న నాలుగు 75 వార్డులకు గాను ముగ్గురేసి అభ్యర్థులు బరిలో ఉండనుండగా, స్వతంత్రులతో కలిపి 668 నామినే షన్లు దాఖలయ్యాయి. పార్టీల నుంచి టిక్కెట్లు ఖరారైన వారు పార్టీ గుర్తులపై నామి నేషన్లు దాఖలు చేయగా కొందరు పార్టీ గుర్తులతో పాటు స్వతంత్రులుగా కూడా నామినేషన్లు వేశారు. ఒకవేళ చివరి క్షణంలో పార్టీల బీ ఫాం అందకపోయినా స్వతంత్రులుగా బరిలో నిలిచే లక్ష్యంతో రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేస్తున్నట్లు తెలుస్తోంది.






# రామాయంపేట కాంగ్రెస్‌కు బిగ్ షాక్

- బీఆర్ఎస్ గూటికి సీనియర్ నేత చౌదరి సుప్రభాత్ రావు
- మున్సిపల్ ఎన్నికల వేళ హస్తం పార్టీకి గట్టి ఎదురుదెబ్బ
- కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి హరీష్ రావు
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అడ్రస్ గల్లంతవ్వడం ఖాయం: మాజీ మంత్రి హరీష్ రావు

**రామాయంపేట, జనవరి 30 (సిరి న్యూస్):** మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మెదక్ నియోజకవర్గంలోని రామాయంపేటలో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కాంగ్రెస్ సీనియర్ నాయ కుడు చౌదరి సుప్రభాత్ రావు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి, బీఆర్ఎస్ లో చేరారు. సుప్రభాత్ రావు గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో NSUI నుంచి పీసీసీ సెక్రటరీ వరకు వివిధ హోదాల్లో పనిచేశారు. శుక్రవా రం హైదరాబాద్ లోని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు నివాసంలో ఈ చేరిక కార్యక్రమం జరిగింది. మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, జిల్లాస్థాయి నాయకుడు కంఠరెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో సుప్రభాత్ రావు తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ లో చేరారు. వారికి హరీష్ రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై ప్రజల్లోనే కాదు, ఆ పార్టీ సొంత నాయకుల్లోనూ తీవ్ర అసంతృప్తి నెలకొందని అన్నారు. రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనలో ప్రజలకు చేసింది శూన్యమని,




ఇచ్చిన హామీలు నెరవేర్చలేక చేతులెత్తేశారని విమర్శించారు. అందుకే అభివృద్ధిని కాంక్షించే కరుడుగట్టిన కాంగ్రెస్ వాది సుప్రభాత్ రావు లాంటి సీనియర్ నాయకులు కాంగ్రెస్ ను వీడి బీఆర్ఎస్ లో చేరుతున్నారు పేర్కొన్నారు. రామాయంపేటలో సుప్రభాత్ రావు చేరికతో పార్టీ మరింత బలోపేతం అయ్యిందని, మున్సిపల్ ఎన్నికల్లో రామాయంపేటలో ఎగిరేది గులాబీ జెండానే అని హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు. పార్టీని నమ్ముకుని వచ్చిన వారికి సముచిత స్థానం, గౌరవం ఉంటాయని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను, బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ హయాంలో పట్టణ ప్రగతి తో మన పట్టణాలు, మున్సిపాలిటీలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని గుర్తు చేశారు. పచ్చదనం, పరిశుభ్రత, మెరుగైన సౌకర్యాలతో కళకళలాడిన పట్టణాలు.. నేడు కాంగ్రెస్ పాలనలో నిధులు లేక, నిర్వహణ లేక పూర్తిగా నిర్వీర్యం అయిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వచ్చాక పట్టణ ప్రగతి పూర్తిగా పడకేసిందని, మళ్ళీ మంచినీటి సమస్యలు, పారిశుధ్య సమస్యలు మొదలయ్యాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని హరీష్ రావు అన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరిట రేవంత్ రెడ్డి అన్ని వర్గాలను మోసం చేశారు ఉన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారని, ఉమ్మడి మెదక్ జిల్లాలో జరగబోయే అన్ని మున్సిపాలిటీ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయబోయేది, విజయ ఢంకా మోగించేది బీఆర్ఎస్ పార్టీనే అని హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను, వైఫల్యాలను గడప గడపకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సుప్రభాత్ రావు రాకతో రామాయంపేటలో బీఆర్ఎస్ తిరుగులేని శక్తిగా మారిందని, కార్యకర్తలంతా ఐకమత్యంతో పనిచేసి మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి కేసీఆర్ గారికి కానుకగా ఇవ్వాలని కోరారు. పార్టీని నమ్ముకుని వచ్చిన ప్రతి కార్యకర్తకు, నాయకుడికి బీఆర్ఎస్ కుటుంబం అండగా ఉంటుందని, ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని హరీష్ రావు భరోసా ఇచ్చారు. సుప్రభాత్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలకు, నాయకులకు సరైన గుర్తింపు లేదని, కేవలం గ్రూపు రాజకీయాలకే పరిమితమైందని సుప్రభాత్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. మెదక్ జిల్లా అభివృద్ధి కేవలం బీఆర్ఎస్ తోనే సాధ్యమని, కేసీఆర్, హరీష్ రావు నాయకత్వంపై నమ్మకంతోనే తాను బీఆర్ఎస్ లో చేరానని స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో రామాయంపేటలో గులాబీ జెండా ఎగురవేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, మాజీ pacs చైర్మన్ బాధే చంద్రం, పార్టీ పార్టీ నాయకులు పుట్టి యాదిగిరి, శ్రీకాంత్ సాగర్ , ఎస్కే హైమద్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు సమక్షంలో మెదక్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌదరి సుప్రభాత్ రావు తో పాటు పలువులు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు దోమకొండ యాదగిరి చౌదరి పృథ్వీరావు , దోమకొండ శ్రీనివాస్, మార్కు అజేష్ తాటిపల్లి రామీ్క , తాటిపల్లి వంశీ బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.



# నర్సాపూర్ చైర్మన్ పీఠం కైవసం చేసుకుంటాం

- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**నర్సాపూర్ జనవరి 30 ( సిరి న్యూస్):** నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ పీఠం మరోసారి బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటున్నామని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ వెంకటరామిరెడ్డి తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడుస్తున్న నర్సాపూర్ పట్టణ అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయలేదని విమర్శించారు. గతంలో కెసిఆర్ హయాంలో పలు ప్రభుత్వ భవనాలు ప్రారంభిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అవుతున్న వాటిని పూర్తి చేయలేదని మండిపడ్డారు. మున్సిపల్ పరిధిలోని బరిలో ఉన్న బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులను బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నర్సాపూర్ పట్టణ అభివృద్ధికి ఏమాత్రం సహకరించని బిజెపి నాయకులు సైతం తమను విమర్శించడం తగదన్నారు. నర్సాపూర్ పట్టణ అభివృద్ధికి బిజెపి ఎన్ని నిధులు కేటాయించిందో చెప్పాలని అన్నారు. నర్సాపూర్ పట్టణంలో మరోసారి గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, పలువురు నాయకులు ఉన్నారు.



# మెదక్ బల్దియాపై ఎగిరేది బిఆర్ఎస్ జెండానే

- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి
- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి
- మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ లో భారీ చేరికలు





**మెదక్ ప్రతినిధి:జనవరి 30(సిరి న్యూస్) :** మెదక్ బల్దియా పై ఎగిరేది బిఆర్ఎస్ జెండాయేనని,మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి కోరారు. పట్టణం లోని పలు వార్డులకు చెందిన కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ లో చేరారు.వార్డ్ నెంబర్ 10 నుండి కాంగ్రెస్ నాయకులు చింతల శ్రీను, కిషన్, మంద శేఖర్ తో పాటు 20 మంది కార్యకర్తలు,మహిళలు కూడ అలాగే వార్డు నెం 27 నుండి పల్లె రాణి బాలరాజ్ లంతోపాటు 20 మంది కార్యకర్తలు, వార్డ్ నెంబర్ 31 ఆర్కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వరాల. రాములు, రణధీర్ , కంచర్ల శ్రీధర్, యాదగిరి, నరేష్ మంగలి మహేష్, ఆకుల రాహుల్ పాటు 30 మంది కార్యకర్తలు పద్మ దేవేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు.వీరికి పద్మ దేవేందర్ రెడ్డి, మెదక్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ గులాభి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ..బిఆర్ఎస్ లో చేరిన వారిని అభినందించి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన పథకాలు తప్ప ఈ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి ఒకటి కూడా నెరవేర్చలేదన్నారు. రానున్న కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రావాలని, మళ్లీ కేసిఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. పార్టీలో యువకుల చేరికతో భవిష్యత్ రాజకీయాలకు శుభ పరిమాణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల. మల్లికార్జున్ గౌడ్,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ.ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ ఆర్కే.శ్రీనివాస్, నాయకులు లింగా రెడ్డి,కండేల. నర్సింలు,కసాపురం మధు, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ, కిరణ్,రవి భువన్,చంద్ పాషా తదితరులు ఉన్నారు.






# పోటాపోటీగా ముగిసిన నామినేషన్ల పర్వం

- బీ ఫామ్ ఎవరిని వరిస్తుందో తెలియదు నామినేషన్ వేసిన అభ్యర్థులు
- అప్పుడే ప్రచారం కొనసాగిస్తున్న అభ్యర్థులు
- ప్రతి పార్టీలో పోటీ పడుతున్న రెబల్స్

**గుమ్మడిదల, జనవరి 30 ( సిరి న్యూస్) :** మున్సిపాలిటీలకు జరుగుతున్న ఎన్నికలలో నామినేషన్ పర్వం పోటాపోటీగా ముగిసింది. గుమ్మడిదల మున్సిపాలిటీ లో 22 వార్డు కౌన్సిలర్ గాను అన్ని పార్టీలు కలిపి 169 మంది నామినేషన్లు శుక్రవారం నాటికి దాఖలు చేశారు. మూడు రోజులపాటు నామినేషన్ల దాకాలకు రాష్ట్ర ఎన్నికల సంఘం తేదీలను ప్రకటించడంతో అన్ని పార్టీల అభ్యర్థులు పోటాపోటీన నామినేషన్ దాఖలు చేశారు 22 వార్డుల గాను కాంగ్రెస్ పార్టీ నుండి 68 మంది టిఆర్ఎస్ నుండి 46 బిజెపి నుండి 27 బిఎస్పి నుండి ఒకరు సిపిఐ నుండి ఒకరు తెలంగాణ రాజ్యాధికార పార్టీ నుండి ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు 23 మంది గుమ్మడిదల మున్సిపాలిటీకి జరిగే వార్డు కౌన్సిలర్ పోటీలలో నామినేషన్లు దాఖలు చేశారు.

### బీ ఫామ్ ఎవరిని వరిస్తుందో తెలియదు నామినేషన్ వేసిన అభ్యర్థులు

గుమ్మడిదల మున్సిపాలిటీ ఎన్నికలలో అభ్యర్థులు ప్రతి పార్టీ నుండి పోటాపోటీన నామినేషన్లు దాఖలు చేశారు ప్రతి వార్డులో ప్రతి పార్టీ నుండి ఎవరికి బి ఫామ్ వస్తుందో తెలియదు గానీ పోటీతో నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అభ్యర్థులు నేనంటే నేను అంటూ అప్పుడే ప్రచారాలను సాగిస్తున్నారు. ప్రచారం సాగిస్తున్నప్పటికీ చివరికి పార్టీ తరపున బి ఫామ్ ఎవరికి వస్తుందన్న విషయం తెలియని సందిగ్ధంలో అభ్యర్థులు ఉన్నారు. తన పంతా మార్చుకోకుండా ప్రచారాన్ని మాత్రం యధావిధిగా సాగిస్తున్నారు.

### ప్రతి పార్టీలో తప్పని రెబల్స్ తలనొప్పి

ప్రతి పార్టీలో వార్డుల వారీగా రెబల్స్ తలనొప్పి తప్పని పరిస్థితి ఎదురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. పార్టీ తరపున నేనంటే నేను వాడిని నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు పార్టీ తరపున బీఫాం రాని పక్షంలో రెబల్ గా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని అభ్యర్థులు వాపోతున్నారు. తాము పార్టీలో కష్టపడి పని చేస్తున్న తమను గుర్తించకుండా పోయి బీఫామ్ ఇయ్యని పక్షంలో రెబెల్ గా దిగడానికి సైతం లెక్క చేయమని అంటున్నారు అభ్యర్థులు.





# ఎన్నికల బరిలోకి నీలం కవిత

- ఇస్నాపూర్ లో నామినేషన్ దాఖలు
- ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా నీలం కవిత (నీలం మధు ముదిరాజ్ సతీమణి)
- శుక్రవారం అత్యంత ఘనంగా నామినేషన్ దాఖలు

**పటాన్ చెరు, జనవరి 30, (సిరి న్యూస్) :** ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధి లోని 4వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా నీలం కవిత (నీలం మధు ముదిరాజ్ సతీమణి) శుక్రవారం అట్టహాసంగా తన నామినేషన్ దాఖలు చేశారు. అంతకు ముందు ఆమె నీలం మధు తో కలిసి చిట్కుల్ లోని దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అక్కడి నుంచే ఆమె తన ఎన్నికల ప్రచారాన్ని లాంఛనంగా ప్రారంభించారు. 4 వ వార్డుకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా నీలం నివాసానికి చేరుకుని కవితకు తమ మద్దతు ప్రకటించారు. కవిత ను గెలిపించుకోవడం మా బాధ్యత అంటూ మహిళలు నినా దాలు చేయడం విశేషం. స్వయంగా నీలం మధు చేతుల మీదుగా నామినేషన్ పత్రాలను కవితకు అంద జేశారు. కవిత నామినేషన్ దాఖలు చేసే సమయంలో ఆమె అందరి దృష్టిని ఆకర్షించింది. అనంతరం నీలం కవిత ఇస్నాపూర్ ఐలా కార్యాలయంలో తన నామినేషన్ పత్రాల ను అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. మహిళా ఆశీర్వాదాలు, కార్యకర్తల కష్టం తన గెలుపున కు పునాదుల ని కవిత ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.



# విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి




- ఎమ్మార్వో కమలాద్రి చారి
- మండల విద్యాధికారి బుచ్య నాయక్

**శివంపేట్ జనవరి 30 ( సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని గోమారం ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్ క్రీడోత్సవాలు అటహాసంగా ప్రారంభమయ్యాయి..ఈ క్రీడలను శివంపేట మండల ఎమ్మార్వో కమలాద్రి చారి, ఎంపీ ఓ తిరుపతిరెడ్డి, ఎంఈఓ బుచ్చ నాయక్, స్థానిక సర్పంచ్ కుమ్మరి హేమవతి ఆంజనేయులు, మరియు నర్సాపూర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి క్రీడలను ప్రారంభించారు. మండలంలోని కస్టర్లు శివంపేట్, గోమారం దొంతి పిలుట్ల రత్నాపూర్ క్లస్టర్ల క్రీడాకారులు పాల్గొన్నారు. మొదటిరోజు జరిగిన క్రీడల్లో వాలీబాల్ బాలుర విభాగంలో దొంతి గ్రామం విద్యార్థులు ప్రథమ స్థానం నిలిచారు. ద్వితీయ స్థానంలో గోమారం విద్యార్థులు విజయం సాధించారు. బాలికల విభాగంలో గోమారం ప్రథమ స్థానాన్ని కైవాసం చేసుకుంది. ఖో ఖో క్రీడల్లో బాలుర విభాగంలో శివంపేట ప్రథమ స్థానం సాధించింది. పిల్లుట్ల ద్వితీయ స్థానం కైవాసం చేసుకుంది.. బాలికల విభాగంలో గోమారం ప్రథమ స్థానం. కొంతన్ పల్లి ద్వితీయ స్థానం కైవాసం చేసుకున్నారు. క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు అతిథులుగా విచ్చేసిన శివంపేట మండల ఎమ్మార్వో కమలాద్రి చారి, ఎంపీ ఓ తిరుపతిరెడ్డి ఎంఈఓ బుచ్చా నాయక్, మాజీ ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుధీర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రామాయంపేట మున్సిపాలిటీలో 119 నామినేషన్లు దాఖలు



- ఎన్నికల అబ్జర్వర్, జిల్లా ఎస్పీ కలెక్టర్ పరిశీలన
- భారీ ర్యాలీతో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు
- సుప్రభాత రావు కూతురు టిఆర్ఎస్ నుండి పోటీ

**రామాయంపేట, జనవరి 30 (సిరివార్త)** : రామాయంపేట మున్సిపాలిటీకి చివరి రోజు అయిన శుక్రవారం నాడు 61 నామినేషన్లు దాఖలు అయ్యాయి. దీంతో మొత్తం నామినేషన్లు 119.. ఇందులో కాంగ్రెస్ 39, టిఆర్ఎస్ 31, బిజెపి 27, ఇండిపెండెంట్ లు తో పాటు మరో వేరే రాష్ట్రానికి చెందిన పార్టీ రికగ్నైజేషన్ పార్టీ తరఫున ఒకరు నామినేషన్లు దాఖలు చేశారు. టిఆర్ఎస్ టికెట్ ఆశిస్తున్న జర్నలిస్టు, రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మల్లేశం యాదవ్, 5వ వార్డు నుండి బిజెపి అభ్యర్థి పబ్బ సత్యనారాయణ గుప్తా, ఒకటవ వార్డు, 7వ వార్డు నుండి కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న గజవాడ నాగరాజు అతని భార్య, పదవ వార్డు నుండి బిజెపి తరఫున పోటీ చేస్తున్న దోమకొండ రాములు తో పాటు మరికొంత మంది అభ్యర్థులు పెద్ద ఎత్తున డప్పు చప్పులతో ర్యాలీగా తరలివచ్చి తమ నామినేషన్లను దాఖలు చేశారు. మధ్యాహ్నం సమయంలో ఎన్నికల సాధారణ పరిశీలకు లు రవికిరణ్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,జిల్లా ఎస్పీ DV శ్రీనివాసరావు ఎన్నికల నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు.. సాయంత్రం సరిగ్గా 5 గంటలకు గేటు క్లోజ్ చేశారు.



# కస్తూర్బాలో ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తాం





**మనోహరాబాద్, జనవరి 30. సిరి న్యూస్:** కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్లో ఏ సమస్య వచ్చినా మీకు అండగా ఉండి పరిష్కరిస్తామని సర్పంచ్ చిత్ర రఘు బాలికలకు, టీచర్లకు హామీ ఇచ్చారు. మండలంలోని కూచారం గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ హాస్టల్ ను శుక్రవారం స్థానిక సర్పంచ్ చిత్ర రఘు పరిశీలించారు. వంటగదిని, బాలికల విద్య విధానాన్ని, తరగతి గదులను, హాస్టల్ గదలను ఆమె పరిశీలించారు. బాలికలకు ఎప్పటికప్పుడు నాణ్యమైన వంటకాలను తయారు చేసి భోజనాలు పెట్టాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం భోజనాలు వడ్డించాలని ఆమె టీచర్లకు సూచించారు. బాలికలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. బాలికలతో వారు సహపంక్తి భోజనాలు చేశారు. హాస్టల్లో గాని, బాలికలకు గానీ ఏ సమస్య వచ్చినా తక్షణమే తనకు ఫోన్ చేసి సమాచారం తెలిపాలని ఆమె సూచించారు. పాఠశాల ఆవరణను, వంటగదిలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని బాలికలను కోరారు. అటు తల్లిదండ్రులకు, ఇటు పాఠశాలకు, టీచర్లకు గుర్తింపు తేవాలని తెలిపారు.

## సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాల్లో పాల్గొన్న

# నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



**శివంపేట జనవరి 30 ( సిరి న్యూస్) :** వన దేవతలు సమ్మక్క, సారాలమ్మ తల్లి దీవెనలతో మెదక్ జిల్లా ప్రాంత ప్రజలంతా సుఖసంతోషాలతో సల్లగుండాలని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు.చిన్నగొట్టిముక్కుల శివారులో చాకరిమెట్ల అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీసమ్మక్క సారక్క తల్లిని నిర్వాహకులు నర్సిములు దంపతులతో కలిసి శుక్రవారం ఆమె దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి చల్లని దీవెనలతో రైతులంతా పాడి పంటలతో ఆనందంగా ఉండాలని వేడుకుంటున్నట్లు ఆయన అన్నారు.అనంతరం జాతర నిర్వాహకులు నర్సిములు దంపతులు అమ్మవారి ప్రసాదాన్ని అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో చిన్నగొట్టిముక్కుల సర్పంచ్ నారాయణరావు,మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మాజీ జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, గొల్ల చంద్రకళ శ్రీశైలం,బోల్ల బిక్షపతి,మర్రి మహేందర్ రెడ్డి,టిక్యా దేవమ్మగూడ సర్పంచ్ తేజస్విని రాజేందర్ నాయక్, ప్రభాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



కౌడిపల్లి మండల పరిధిలోని మర్రిచెట్టు తండా అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో భేటీ జన్మోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ రమేష్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో బారసాల (తొట్టెల) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసిడిఎస్ రైలాపూర్ సెక్టర్ సూపర్వైజర్ లక్ష్మి భేటీ దినోత్సవం ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సర్పంచ్ రమేష్ నాయక్ మాట్లాడుతూ, ఆడపిల్ల భారం కాదు బాధ్యత అని, ఆడపిల్లల చదువు, భద్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నాయని తెలిపారు. వాటిని వినియోగించుకుని ఆడపిల్లలను చదివించి ఎదగనివ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంసి బాల్ సింగ్, వార్డు సభ్యులు కాట్రోత్ రవీందర్, కాట్రోత్ పద్మ, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

**కౌడిపల్లి జనవరి 30 ( సిరి న్యూస్):**

# తూప్రాన్ మున్సిపల్ లో 73 నామినేషన్ల స్వీకరణ



**తూప్రాన్ జనవరి 30 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ 2వ సాధారణ ఎన్నికలలో భాగంగా శుక్రవారం రోజు ఎలక్షన్ అబ్జర్వర్ కిరణ్ కుమార్ సందర్శించారు నామినేషన్లను స్వీకరించడం పాటిస్తున్న విధివిధానాల గురించి అడిగి తెలుసుకున్నారు తొలి రోజు నాలుగు నామినేషన్లలు రాగా రెండవ రోజు 52 నామినేషన్స స్వీకరించగా మూడవరోజు 73 నామినేషన్లు స్వీకరిం చడంతో ముగిసిన ప్రక్రియ తూప్రాన్ మున్సిపల్ పరిధిలో 16 వార్డులు ఉండగా మూడు రోజుల నుండి నామినేషన్స ప్రక్రియ కొనసాగిందని నేటితో నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం సాయంత్రం ముగియడంతో వేసి నటువంటి నామినే షన్లకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి 129 వచ్చాయాన్ని తెలిపారు.. ఈరోజు అన్ని పార్టీల వారు నామినేషన్లు వేయడం జరిగిందని 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ నుండి బొద్దు జోత్స్న వేణు వేశారని మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు కార్యక్రమంలో తూప్రాన్ ఆర్ డి ఓ జయ చంద్రారెడ్డి తూప్రాన్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తూప్రాన్ మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న నామినేషన్ల సందర్భంగా భారీ ర్యాలీలతో మున్సిపల్ ప్రాంగణమంతా అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలతో సందడి వాతావరణం నెలకొంది పోలీసు ముందస్తుగానే బలగాలను మోహరించారు ప్రజలకు ప్రయాణి కులకు వ్యాపారస్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేసి ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తూప్రాన్ సిఐ రంగాకృష్ణ ఎస్ఐ గంగరాజు మధుకర్ రెడ్డి సుభాష్ గౌడ్ రాజు ఎస్ఐ 2 జ్యోతి పోలీస్ సిబ్బంది కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న సంబంధిత శాఖల అధికారులు



# కుక్కల స్వైర విహారం, ఆందోళనలో ప్రజలు



**నార్సింగి, జనవరి 30 (సిరి న్యూస్) :** మండలం లో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ఎటు చూసినా గుంపులు గుంపులు గా తిరుగుతూ వచ్చే పోయే వారి పై విరుచుకు పడుతున్నాయి. కుక్కల కాటుకు చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ బలవుతున్నారు. శుక్రవారం ఉదయం శంఖాపూర్ తాండా లో తన ఇంటి ముందు ఆడుకుంటున్న అమన్ దీప్ (3) పై కుక్కలు దాడి చేశాయి. ఈ ఘటన లో బాలుడికి ముఖం పై తీవ్ర గాయాలు అవ్వగా రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. శుక్రవారం ఒక్క రోజులోనే మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 8 కుక్క కాటు కేసులు, ఈ నెలలో మొత్తం మీద 46 కేసులు రావడం తో పరిస్థితి అర్థం అవుతుంది.

- **ఒక్క రోజు లోనే 8 కేసులు**

ప్రైవేట్ ఆసుపత్రులకు, రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రికి చికిత్స కోసం వెళ్లిన వారు కాకుండా ఈ గణాంకాలు ఉండడం తో మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల కుక్క కాటు సంఘటనలు పెరిగాయని, తీవ్రంగా గాయపడిన వారిని పెద్ద ఆసుపత్రులకు సిఫార్సు చేయాల్సి వస్తుందని, ప్రజలు కుక్కలతో అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక కేంద్ర అధికారి డా. రవి కుమార్ అన్నారు. కుక్కల బెడద నుంచి కాపాడేందుకు అధికారులు చర్యలు తీసు కోవాలని, కుక్కల నివారణకు తక్షణమే కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ముగిసిన నామినేషన్ల పర్వం

**మెదక్ జనవరి 30 (సిరిన్యూస్):** గత మూడు రోజులు గా హడావిడిగా సాగిన నామినేషన్ ల పర్వం నేటితో ముగిసిందని మెదక్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 2వ సాధారణ ఎన్నికలలో భాగంగా మెదక్ మున్సిపాలిటీలో శుక్రవారం 3వ రోజు నామినేషన్లు హడావిడిగా కొనసాగయన్నారు. మొత్తం 156 మంది అభ్యర్థుల నుండి నామినే షన్లను స్వీకరించడం జరిగిందన్నారు. వాటిలో అధికార పార్టీ కాంగ్రెస్ నుండి-43, బీజేపీ- 31, బిఆర్ఎస్- 49,బీఎస్పీ- 07, ఏఐఎంఐఎం- 06 ఇండిపెండెంట్ అభ్యర్థులు- 20 మంది నామినేషన్ చేసుకున్నారు. మొదటి రోజు 12 నామినేషన్లు దాకలు చేయగా రెండవ రోజు 103, మూడవ రోజు 156 మంది అభ్యర్థులు నామినేషన్ చేసుకున్నారు. అందులో అధికార కాంగ్రెస్ పార్టీ నుండి- 89, బిఆర్ఎస్- 91, బీజేపీ- 47, ఏఐఎంఐఎం- 08, బీఎస్పీ-07 ఇండిపెండెంట్ అభ్యర్థులు- 29 మంది దాఖలు చేశారన్నారు. ఇప్పటి వరకు

- **మెదక్ మున్సిపాలిటీలో మొత్తం 271 నామినేషన్లు**

మెదక్ మున్సిపాలిటీలో 32 వార్డులకు గాను 271 నామినేషన్లు వివిధ పార్టీలు మరియు ఇండిపెండెంట్ ల నుండి స్వీకరించడం జరిగిందన్నారు.ఈ రోజుతో నామినేషన్ల పర్వం ముగిసిందని శనివారం స్క్రూటీని ప్రక్రియ ఉంటుందని తెలిపారు.



**పెద్ద శంకరంపేట్. జనవరి 30 (సిరి న్యూస్) :** పెద్ద శంకరంపేటలోని విట్టలేశ్వర స్వామి మందిరంలో శివ స్వాములకు మైనారిటీ అసోసియేషన్ బాధ్యులు శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. మైనార్టీ అసోసియేషన్ అధ్యక్షులు యాదుల్ ఆధ్వర్యంలో మైనార్టీ అసోసియేషన్ బాధ్యులు శివ స్వాములందరికి సామూహికంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతికగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మురళి పంతులు. శివ స్వాములు భాస్కర్ అశోక్ వెంకట్ బుగుడాల సంగమేశ్వర్. కృష్ణ.రాజేష్ అధిక సంఖ్యలో శివ స్వాములు మైనార్టీ అసోసియేషన్ బాధ్యులు యాదుల్. షఫిక్. సాజిద్. ఖలీమ్. సిరాజ్. షకీర్ జలీల్ పాల్గొన్నారు..

# హత్య కేసులో నిందితుడి అరెస్ట్



**తూప్రాన్ జనవరి 30 సిరి న్యూస్ :** వెల్దుర్తి మండలం బండమీదిపల్లి గ్రామానికి చెందిన గంపల బాలేష్ అనే వ్యక్తిని బుధవారం రోజు రాత్రి అనుమానంతో గుడ్డలితో నరికి హత్య చేసిన కేసులు నిందితుడు అప్పల సాయిలు ను శుక్రవారం రోజు తూప్రాన్ సర్కిల్ సిఐ రంగాకృష్ణ విచారణ చేపట్టిగా నిందితుడు సాయిలు తను చేసిన హత్యను ఒప్పుకోగా తన భార్యతో బాలేష్ అక్రమ సంబంధం కొనసాగించడాన్ని చూసి గొడ్డలితో నరికి చంపానని తరువాత పోలీస్ స్టేషన్ లో లొంగిపోవడం జరిగింది విచారణ తర్వాత రిమాండ్ కు తరలించినట్లు తూప్రాన్ సీఐ రంగాకృష్ణ తెలిపారు వెల్దుర్తి ఎస్ఐ రాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ తుంబురేశ్వ స్వామి ఉత్సవాలు



**టేక్మాల్ జనవరి 30:సిరి న్యూస్ :** మండలం పరదిలోని వేల్పుగొండ గ్రామం లోని కాకతీయుల కాలంలో నిర్మించినటువంటి శ్రీ తుంబురీశ్వర స్వామి ఉత్సవాలలో భాగంగా 30వ తేదీన శుక్రవారం మాఘ శుద్ధ ద్వాదశి రోజున ఉదయం దేవతామూర్తులకు రుద్రా అభిషేకం, వ్యూహ వచనము కలశ స్థాపన శకట ఉత్సవం సాయంత్రం బండ్లు ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగాయి. నిత్య అన్నదానం బజన సంకీర్తలతో ఆలయం భక్తులకు కనువిందు చేస్తున్నాయన్ని, ఆలయ పూజారి శ్రీ రవి కోటి వైద్య రామ శర్మ,అన్నారు. ఈ ఉత్సవాలలో గ్రామ సర్పంచ్ నిరుడి దాస్, ఉపసర్పంచ్ ఎంపీ సుధాకర్, గ్రామ పాలకవర్గం సభ్యులు,గ్రామ పెద్దలు యువజన సంఘాల నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు భక్తులు వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ మున్సిపాలిటీలో 138 నామినేషన్లు

- **మూడవ రోజు ఊపందుకున్న నామినేషన్లు**

**నర్సాపూర్ జనవరి 30 (సిరి న్యూస్) :**
మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో మూడవ రోజు నామినేషన్లు జోరుగా సాగాయి శుక్రవారం 86 నామినేషన్లు వచ్చినట్లు అధికారులు తెలిపారు ఇందులో BJP పార్టీ తరుపున 22, BRS పార్టీ తరపున 20 కాంగ్రెస్ తరుపున 26, బీఎస్పీ తరుపున 2, ADR పార్టీ తరుపున 02 జనసేన తరఫున 1 ఎంఐఎం 1 ఇండిపెండెంట్ అభ్యర్థులు 12 నామినేషన్లు దాఖలు చేశారు మూడు రోజులలో 138 నామినేషన్లు వేశారని మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్ చరణ్ రెడ్డి తెలిపారు..

# ప్రభుత్వం వ్యతిరేకతే బీఆర్ఎస్ అభ్యర్థుల విజయం




▪ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పట్నం మాణిక్యం

**గుమ్మడిదల జనవరి 30 ( సిరి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేకతను మున్సిపల్ పరిధిలోని ప్రజలు ఓట్ల రూపంలో చూపించి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులందరినీ గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి, డీసీసీ మాజీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం కోరారు. శుక్రవారం గుమ్మడిదల మున్సిపాలిటీలో పార్టీ తరపున అభ్యర్థులు పోటీ చేస్తున్న సందర్భంగా నామినేషన్ కార్యక్రమానికి ఆయన ఇస్నాపూర్ మున్సిపాలిటీ ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, గుమ్మడిదల మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి గోవర్ధన్ రెడ్డి కలిసి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు అందరూ నిర్విరామంగా కృషిచేసి గుమ్మడిదల మున్సిపాలిటీలో పోటీ చేస్తున్న అభ్యర్థులందరినీ గెలిపించే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. గుమ్మడిదల మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని, రానున్న ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, యాదవ్ , మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్, మాజీ సర్పంచులు,మాజీ వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ



**పటాన్ చెరు, జనవరి 30, (సిరి న్యూస్) :** పటాన్ చెరు పట్టణం లోని, ప్రాథమిక పాఠశాలను శుక్రవారం నాడు మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ప్రశ్నాపత్రాలు ఎఫ్.ఎల్. ఎన్., సి.సి.ఈ., పేరెంట్స్ మీటింగ్, మధ్యాహ్నం భోజన రికార్డులు, తరగతి గది ఉపాధ్యాయుల పరిశీలన, టిఎల్ఎంల కు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. మూడవ తరగతి ఎఫ్ఎల్ఎస్ పరీక్ష నిర్వహణ నిర్వహించాల్సిన రికార్డుల గురించి వివరించారు. పాఠశాల పరిసరాల ఆవరణ, టాయిలెట్స్ శుభ్రంగా ఉన్నాయని సంతృప్తి చెందారు. ఈ సందర్భంగా ఒక తరగతి బోధన ను ప్రత్యక్షంగా పరిశీలన చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి విజయ ఉపాధ్యాయురాలు శబరి, పద్మ ప్రసాద్, జ్యోత్స్న, రమేశ్, జీవన లత, ఖాజా కార్టూన్, సబియా పర్వీన్, తదితరులు పాల్గొన్నారు. పాఠశాల నిర్వహణ తీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

### ఎడ్లబండిపై వచ్చి 12వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి

# ఊరేగింపుగా వచ్చి భారీ నామినేషన్ దాఖలు





**అందోల్ జనవరి 30 (సిరి న్యూస్)** :ఆందోల్- జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కోరబోయిన సరస్వతీ పోచయ్య 12వ పరిధిలో ఉన్నటువంటి శ్రీ రాజరాజేశ్వర మందిరంలో నామినేషన్ పత్రాలను పెట్టిప్రత్యేక పూజలు చేసి అనంతరం అక్కడినుండి భారీ ఊరేగింపుగా కాలనీకి చెందిన ప్రజలు కార్యకర్తలు యువనాయకులు మహిళలు యువకుల నడుమ అక్కడినుండి బయలుదేరి బ్యాండ్ మేళాలు,టపాసులు కాల్చుతూ యువకులు నృత్యాలు నడుమ ఊరేగింపు జోగిపేట క్లాక్ టవర్ మీదుగా హనుమాన్ చౌరస్తా వరకు ఈ ర్యాలీ కొనసాగింది. అనంతరం నామినేషన్ పత్రాలను మున్సిపాలిటీ ఆఫీసులో దాఖలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వులువల సత్తయ్య, వులువల రాజు, శ్రీనివాస్, మల్లేశం, దుర్గేష్,దశరథ్, పాపయ్య, ప్రభు,భీమ్ రాజ్, రాకేష్, మహేందర్, లింగ లక్ష్మణ్, పోచయ్య, రమేష్,తదితర కాలనీ కి చెందిన ప్రజలు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పౌరులు హక్కులపై అవగాహన కలిగి ఉండాలి



**ఝరాసంగం జనవరి సిరి న్యూస్ 30 :** భారతీయ పౌరులుగా ప్రతి పౌరుడు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఆర్ఐ సాయికుమార్ అన్నారు. శుక్రవారం ఝరాసంగం మండల పరిధిలోని ప్యాలవరం గ్రామంలో ప్రజలకు పౌరుల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరునికి భావ ప్రకటనా స్వేచ్ఛను వినియోగించుకునే హక్కు ఉందన్నారు. గ్రామాలలో కుల వివక్ష, అంటరానితనం లేకుండా చూసే బాధ్యత ప్రతి పౌరునిపై ఉందన్నారు. బాల్య వివాహాలు అరికట్టడం, మధ్యపానాన్ని నిషేదించడం, లింగ వివక్షతను రూపుమాపాలన్నారు. కార్యక్రమంలో ట్రైనీ డీటీ, పి.అజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్, జీపీఓ లతీఫ్, ఎస్సీ బాలికల వసతి గృహం వార్డన్ చంద్రమ్మ, ఉప సర్పంచ్ రవి, మాణిక్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరిన శివకుమార్



**గుమ్మడిదల, జనవరి 30 (సిరి న్యూస్) :** గుమ్మడిదల గ్రామానికి చెందిన నీరుడి శివకుమార్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమక్షంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరాడు. అవినీతి కి దూరంగా ఉండడమే పార్టీ లక్ష్మణ్ అవినీతిని అరికట్టి ప్రజలకు జవాబు దారితనంగా ఉండడం తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్షమని ఆ పార్టీలో చేరినట్లు నీరుడి శివకుమార్ తెలిపారు. బీసీ రిజర్వేషన్ల కోసం బీసీలను ముఖ్యమంత్రి చేయాలని ఉద్యమించే పార్టీలో చేరినందుకు తనకు చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. గుమ్మడిదల మున్సిపాలిటీకి జరుగుతున్న ఎన్నికలలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరపున పోటీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 2019 సంవత్సరంలో స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్ పదవికి పోటీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## 19వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి నామినేషన్



**స దాశివ పేట . జనవరి 30. (సిరిన్యూస్) :** సదాశివ పేటలో 19వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి రుహీన బేగం ఇలియాజ్ షరీఫ్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రుహీన బేగం ఇలియాజ్ షరీఫ్ మాట్లాడుతూ 18వ వార్డు ప్రజలు 10 సంవత్సరాలుగా రెండుసార్లు ఇండిపెండెంట్ అభ్యర్థి అయినా కూడా కౌన్సిలర్ గా నన్ను గెలిపించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ మరొకసారి అవకాశం ఇవ్వాలని, వార్డును మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని, మూడవసారి గెలిపించాలని 18వ వార్డు ఓటర్లను అభ్యర్థించడం జరిగింది. భారీ ఎత్తున 18వ వార్డులో ర్యాలీ నిర్వహిస్తూ ఓటర్లను తనకే పట్టం కట్టాలని కోరడం జరిగింది.

# చివరి రోజు హోరాహోరీగా నామినేషన్లు







**పటాన్ చెరు, జనవరి 30, (సిరి న్యూస్) :** పటాన్ చెరు మండలం లోని రెండు మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 3 వ రోజు నామినేషన్ల ప్రక్రియ హోరాహోరీగా జరిగింది. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో 26 వార్డులకు గాను ఇంకా నామినేషన్ల పర్వం కొనసాగుతుంది. పూర్తి వివరాలు రావడానికి ఇంకా సమయం పట్టే అవకాశం ఉందని చెబుతున్నారు.

ఇదిలా ఉంటే ఇంద్రేశం మున్సిపల్ పరిధిలో 18 వార్డులకు గాను 103, నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో కాంగ్రెస్-37, బిఆర్ఎస్-35, బిజెపి-19, రిజిస్టర్ పొలిటికల్ పార్టీస్-2, ఇండిపెండెంట్-10. ఉన్నాయి. ఈ రోజు వరకు మొత్తం 166 నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

# పేట మున్సిపాలిటీలో 223 నామినేషన్లు





**సదాశివపేట. జనవరి 30 (సిరి న్యూస్) :** సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మూడు రోజులుగా నామినేషన్లు కొనసాగుతున్నాయి. మొత్తం 223 నామినేషన్లు అభ్యర్థులు వేయడం జరిగింది. శుక్రవారం నామినేషన్లు 129. ఎంఐఎం 9, బిజెపి 36, బిఆర్ఎస్ 65, సిపిఎం 2, కాంగ్రెస్ 80 ఇండిపెండెంట్ 27 జనసేన పార్టీ 3, రావడం జరిగింది. సదాశివపేటలో నామినేషన్ల ప్రక్రియ ఎలాంటి అల్లర్లకు తావివ్వకుండా ప్రశాంతంగా ముగిసింది.







# పది ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**నిజాంపేట, జనవరి 30 సిరి న్యూస్:** పదవ తరగతి వార్షిక పరీక్షల కోసం విద్యార్థులను సమర్థవంతంగా సిద్ధం చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఉపాధ్యాయులకు సూచించారు.ఈ మేరకు శుక్రవారం రోజున నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలోని పదవ తరగతి ప్రత్యేక తరగతులను ఆయన పరిశీలించారు. వార్షిక పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచే లక్ష్యంతో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి అదనపు తరగతులు నిర్వహించలని,ప్రత్యేక తరగతుల నిర్వహణ వల్ల నాణ్యమైన విద్యను అందించడం తోపాటు మెరుగైన ఫలితాలు ఉంటాయన్నారు. అనంతరం కలెక్టర్ ఉపాధ్యాయుల బోధన శైలిని పరిశీలిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. గణితం,సైన్స్,ఇంగ్లీష్ వంటి ముఖ్యమైన సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు పెట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోరపట్ల కుంటలో మృతదేహం లభ్యం

**హత్నూర, జనవరి 30, (సిరి న్యూస్) :** కుంటలో తేలుతూ వ్యక్తి మృతదేహం లభ్యమైంది.వివరాలకు వెళితే సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం బోరపట్ల గ్రామ శివారులో ఉన్న పత్తి కుంట చెరువులో ఒక మగ వ్యక్తి మృతదేహం నీటిలో తేలుతుందని శుక్రవారం ఉదయం గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు వెళ్లి చూడగా .ఇట్టి వ్యక్తి వయసు సుమారు 40 సంవత్సరాల వరకు ఉండవచ్చు శరీరంపై ఎలాంటి బట్టలు లేకుండా అండర్వేర్ మాత్రమే కలిగి ఉన్నాడు. అక్కడ చెరువు సమీపంలో అతని యొక్క పాయింటు, షర్టు, బనియన్ , చెప్పులు కలవు. కావున ఎవరైనా గుర్తున్నచో హత్నూర పోలీస్ స్టేషన్ 8712656752 నెంబర్ ను సంప్రదించగలరనీ ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు.

# 20వ వార్డు కౌన్సిలర్ బీఆర్ఎస్ అభ్యర్థి డీబీ నాగభూషణం



**ఆందోల్ జనవరి 30 (సిరి న్యూస్) :** అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో 20వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా డిబి నాగభూషణం నామినేషన్ దాఖలు చేశారు. మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాకు బీఫామ్ ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశాడు.

# బంగారం గొలుసు దొంగలించిన దొంగలు అరెస్ట్



**జహీరాబాద్ జనవరి 30 జ్యోతి న్యూస్ :** పట్టణ పురపాలక సంఘ పరిధిలో గల లోని ఆదర్శ నగర్ లో ఈ నెల 22న ఓ మహిళను కత్తితో బెదిరించి గొలుసు దొంగిలించిన నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. డీఎస్పీ సైదా నాయక్ తెలిపారు, నిందితుల నుండి రూ. 4.70 లక్షల విలువైన రెండున్నర తులాల బంగారు గొలుసు బైక్ స్వాధీనం చేసుకున్నామని.పక్కా సమాచారంతో నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు డి ఎస్పీ విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. కేసును చేదించిన సీఐ శివలింగం ఎస్సై వినయ్ కుమార్ లను అభినందించారు..

# సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



**నిజాంపేట, జనవరి 30 సిరి న్యూస్** నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం రోజున సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను ఎంపీడీవో రాజిరెడ్డి,తహసిల్దార్ శ్రీనివాస్ ప్రారంభించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలోని యువకుల క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారని,ఈ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతులను జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందని తెలిపారు.యువకులు చెడు దారిన పడకుండా ఆటల్లో రాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తుందని ఈఅవకాశాన్ని యువత సద్వినియం చేసుకోవాలని కోరారు. ఎంఈఓ యాదగిరి, ఇన్చార్జ్ ఎంపీవో నరసింహారెడ్డి,మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు భాను ప్రకాష్ రెడ్డి సర్పంచ్ లు చలిమేటి నరేందర్,బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



**అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో నామినేషన్ ప్రక్రియ చివరి రోజు కావడంతో కాంగ్రెస్ అభ్యర్థిగా 4వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి బరిలో తిరుమల కల్పన హరికృష్ణ గౌడ్,5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కొత్త గొల్ల మాధవి శ్రీనివాస్ , 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రాచకొండ జ్యోతి ప్రదీప్ గౌడ్ , 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి తోట్ల రామకృష్ణ, 8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బండల సంతోష్ నామినేషన్ దాఖలు చేశారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాకు బీఫామ్ ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.**

**ఆందోల్ జనవరి 30 (సిరి న్యూస్) :**

# క్రీడలలో గెలుపు ఓటములు సహజం

- సీఎం కప్ విజేతలకు బహుమతులు ప్రధానం
- సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్






**కౌడిపల్లి జనవరి 30 ( సిరి న్యూస్) :** క్రీడలలో గెలుపు ఓటములు సహజమని విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని కౌడిపల్లి గ్రామ సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ విద్యార్థులకు సూచించారు .శుక్రవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చంద్రం కృష్ణ గౌడ్ హాజరై ఎంపీడీవో శ్రీనివాస్, తహసిల్దార్ కృష్ణ, రైలాపూర్ మాజీ సర్పంచ్ కుర్మ శేకులు తో కలిసి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో రాణిం చాలన్నారు. మండల స్థాయి క్రీడా విజేతలు కబడ్డీ( మహిళా) ప్రథమ స్థానం ,భుజ రంపేట్ ద్వితీయ స్థానం రాయిలాపూర్ ,వాలీబాల్ మహిళ విభాగంలో ప్రథమ స్థానం భుజరంపేట్ ద్వితీయ స్థానం వెల్మకన్న వాలీబాల్ పురుష విభాగంలో ప్రథమ స్థానం రైలాపూర్ ద్వితీయ స్థానం కౌడిపల్లి కోకో మహిళ విభాగంలో ప్రథమ స్థానం సలాబాత్ పూర్ ద్వితీయ స్థానం వెల్మ కన్నకోకో పురుషుల విభాగంలో ప్రథమ స్థానం సలాబత్పూర్ ద్వితీయ స్థానం వెల్మకన్న నిలిచాయి. ఈ కార్యక్రమంలో పీడీలు విజయకృష్ణ, శేఖర్ పూర్ణచంద్, పి ఈ టి లు కృష్ణ గౌడ్ ,హాజీమ్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఫ్లయింగ్ స్క్వాడ్ పనితీరును
# పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్



**మనోహరాబాద్, జనవరి 30. సిరి న్యూస్ :** మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ టీం పనితీరును ఎన్నికల అబ్జర్వర్ పరిశీలించారు. మున్సిపల్ నామినేషన్ సెంటర్లను పరి శీలించడానికి ఐఎఫ్ఎస్, మీసేవ కమిషనర్, ఎన్నికల అబ్జర్వర్ రవి కిరణ్ శుక్రవారం హైదరాబాద్ నుండి తూప్రాన్ కు వెళ్లారు. మార్గమధ్యమైన మనోహ రాబాద్ టోల్గేట్ వద్ద వాహనాలను చెక్ చేస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ టీం పనితీరును ఆయన పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట స్థానిక తహసిల్దార్ ఆంజనేయులు, రెవెన్యూ అధికారులు, పోలీసులు ఉన్నారు.

## తూప్రాన్ మున్సిపల్ 16 వార్డులలో పోటీ ఉంటాం



**తూప్రాన్ జనవరి 30 సిరి న్యూస్ :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలో 16 వార్డులలో శుక్రవారం రోజు బిజెపికి చెందిన నాయకులు భారీ ర్యాలీలు నిర్వహించి 16 వార్డులలో నామి నేషన్లు చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 16 వార్డులు పోటీ చేసి గెలుస్తామని నరేంద్ర మోడీ కేంద్రం నుంచి ఇస్తు న్నటువంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని భారతదేశ భవిష్యత్తు బిజెపితో నేనని బిజెపి ఉన్నచోట ప్రజలు ప్రశాంతమైన జీవితం గడుపుతారని ఎన్నో ఏళ్ల నుండి కోర్టు కేసులో నడుస్తున్న అయోధ్య రామ మందిరాన్ని నిర్మించిన ఘనత బిజెపి దేనిని తెలిపారు కార్యక్రమంలో రాష్ట నాయకులు సంగప్ప మాజీ కౌన్సిలర్ నర్సోజి దుర్గరాజు యాదవ్ మధుసూదన్ రెడ్డి గడ్డం రవి యాదగిరి పోచయ్య మురళి సాయ గౌడ్ పాల్గొన్నారు..

## బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం
# ఏర్పాటుకు స్థలం కేటాయించాలి



**నార్సింగి, జనవరి 30 (సిరి న్యూస్) :** బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటు చేయడానికి స్థలాన్ని కేటాయించాలని పట్టణ కేంద్రానికి చెందిన స్నేహ యూత్ అసోసియేషన్, అంబేద్కర్ యూత్ అసోసి యేషన్ సభ్యులు నార్సింగి ఈఓ నాగ భూషణం కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్వర్గీ య బాబు జగ్జీవన్ రాం పేరొందిన స్వా తంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయ వేత్త అని, బీహార్ రాష్ట్రానికి చెందిన వెనుకబడిన వర్గాలనుంచి వచ్చిన నేత అని తెలిపారు. బాబూజీ గా ప్రసిద్ధి చెందిన ఆయన భారత పార్లమెంటులో 40ఏళ్ళ పాటు వివిధ మంత్రి పదవులు నిర్వ హించడమే కాక ఉప ప్రధాని గా కూడా వ్యవ హరించారని అన్నారు. అంటరాని వారి కి సమానత్వం కోసం "ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్" అనే సంస్థను స్థాపించడం లో కీలక పాత్ర పోషించారని అలాంటి మహనీ యుని జీవితం నేటి తరానికి ఆదర్శమన్నారు. బాబూజీ ఆశయాల సాధన కోసం విగ్రహం ఏర్పాటు చేయడం అవసరమని, బాబూజీ విగ్రహ ఏర్పాటు కోసం స్థలాన్ని కేటాయిం చాలని ఈఓ నాగభూషణం కు వినతి పత్రం సమర్పించామని అన్నారు. నాగభూషణం సానుకూలంగా స్పందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో చిగుళ్లపల్లి ప్రభాకర్, కందరి నవీన్, గుర్రాల రత్నం, చిగుళ్లపల్లి రాములు, కందరి రాజు, చిగుళ్లపల్లి నారాయణ, దొంతి స్వామి, నిఖిల్, తొంట శేఖర్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్
# భారత్ హెల్త్ బీమా చేసుకోవాలి



**మనోహరాబాద్, జనవరి 30. సిరి న్యూస్ :** 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్ హెల్త్ బీమా చేసుకోవాలని సర్పంచ్ మోతిబాయ్ లక్ష్మణ్ సింగ్ ఠాకూర్ తెలిపారు. శుక్ర వారం మండలంలోని పరికిబండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మధిర గ్రామమైన తుపాకులపల్లిలో ఏర్పాటు చేసిన అభ క్యాంపును వారు ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఈ హెల్త్ బీమా సౌకర్యాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ఆయుష్మాన్ భారత్ హెల్త్ బీమా కార్డు వల్ల ప్రతి ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ హెల్త్ బీమాను పొందాలన్నారు. క్యాంపు ద్వారా మంజూరైన హెల్త్ బీమా కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.



నర్సాపూర్ నియోజకవర్గం గొట్టిముక్కుల అటవీ ప్రాంతంలో భిమానపు దివ్యతేజం.. వరమివ్వ బంగారమై నిలిచి గద్దెనెక్కిన శక్తి దర్శించుకుని మొక్కులు గ్రంథాలయ సంస్థ చైర్మన్ మండల కాంగ్రెస్ నాయకులు ఈ ల్నందరినీ చల్లగా చూడాలని, ఆ ప్రజలందరూ సుఖసంతోషాలతో, మొక్కుకున్నారు. ఈ శివంపేట్ మండలం చిన్న ఆది పరాశక్తుల ప్రతిరూపం.. ఆత్మా వచ్చిన వనదేవతలై, భక్తుల కొంగు స్వరూపం సమ్మక్క సారలమ్మలను చెల్లించుకున్న మెదక్ జిల్లా చిలుముల సుహాసిని రెడ్డి,శివంపేట్ సందర్భంగా ఆ అమ్మవార్లు మన తల్లుల చల్లని చూపుతో ఆయురారోగ్యాలతో ఉండాలని కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు సేవారత్న అవార్డు గ్రహిత బీసీ నాయకులు బండారి గంగాధర్ శివంపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ ,రాధాకృష్ణ, శ్రీశైలం, శ్రీనివాస్ గౌడ్, తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**శివంపేట్ (సిరి న్యూస్) :**

కేఫ్ లో అక్రమంగా మద్యం తాగడానికి అనుమతిస్తున్న కేఫ్ నిర్వాహకుల పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బీమరి సృజన తెలిపారు. మండల పరిధి లోని జాతీయ రహదారి 44 నార్సింగి గ్రామ పరిధి లోని నార్త్ ఈస్ట్ కేఫ్ లో మద్యం తాగడానికి అనుమతిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు గురువారం సాయంత్రం 6 గం లకు ఎస్ఐ బీమరి సృజన సిబ్బంది తో చేరుకుని కేఫ్ లో సోదాలు నిర్వహించారు. సోదాలు చేస్తున్న పోలీసులను గమనించి కేఫ్ లో మద్యం తాగుతున్న వారు పారి పోగా విషయాన్ని సుమోటో గా తీసుకుని పంచుల సమక్షం లో పంచనామ నిర్వహించారు. ఎలాంటి అనుమతులు లేకుండా, చట్ట వ్యతిరేకంగా మద్యం తాగడానికి అనుమతిస్తున్న నార్త్ ఈస్ట్ కేఫ్ యజమాని దొంతిరెడ్డి రవీందర్ రెడ్డి తండ్రి చంద్రా రెడ్డి, కేఫ్ ఉద్యోగి వర్ధం మహేష్ తండ్రి లచ్చయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బీమరి సృజన తెలిపారు.

**నార్సింగి, (సిరి న్యూస్)**



# ర్యాలీతో దుమ్ములేపిన ఆకుల చిట్టిబాబు

- వందలాదిగా తరలివచ్చిన మహిళలు, కార్యకర్తలు
- 15వ వార్డుకు నామినేషన్ దాఖలు







**అందోల్ జనవరి 30 (సిరి న్యూస్) :** జోగిపేట యువ కాంగ్రెస్ నాయకుడు పట్టణంలోని 15వ వార్డుకు శుక్రవారం తన నామినేషన్‌ను వందలాది మంది కార్యకర్తలు, నాయకులు, అభిమానులతో కలిసి సమర్పించి దుమ్మురేపాడు. వార్డు పరిధిలోకి వచ్చిన రజకులు తమ ఇళ్లకు తాళాలు వేసి మరీ మహిళలు, పురుషులు, మైనార్టీ మహిళలు, యువకులు, ఎస్సీ కాలనీకి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో హాజరైనారు. వార్డు పరిధిలోని దర్గాలో ఖాజా పూజలు చేయించి చేతికి దట్టీ కట్టి శాలువాతో సత్కరించారు. అక్కడి భాజా భజంత్రీలతో, బాణా సంచాలతో పట్టణం మారుమ్రోగిపోయింది. పోచమ్మ దేవాలయంలో టెంకాయ కొట్టి అమ్మవారి ఆశీర్వాదం పొందారు. అడుగడుగునా ప్రజలు నీరాజనం పట్టారు. చిట్టిబాబు నాయకత్వం వర్ధిల్లాలి, దామోదర్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసుకుంటూ ముందుకు కదిలారు. వందల సంఖ్యలో మహిళలు ర్యాలీలో స్వచ్ఛందంగా పాల్గొనడం విశేషం. 17వ వార్డు కౌన్సిలర్‌గా మంచి పేరు సంపాదించిన చిట్టిబాబుకు రిజర్వేషన్ అనుకూలించకపోవడంతో ప్రక్కనే ఉన్న 15వ వార్డులో పోటీకి దిగారు. వార్డుకు చెందిన వందలాది మంది వార్డు సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు.

# న్యాల్కల్ జాతరకు - సర్వం సిద్ధం




**న్యాల్కల్ జనవరి 30 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లాలోని న్యాల్కల్ మండలంలోనే అతిపెద్ద జాతరగ హాజ్రాత్ పీర్ సాహెబ్ జాతరన దాదాపు 8 రోజులుగా నిర్వహిస్తారు.ఫిబ్రవరి 1నుండి 8వ తేదీ వరకి జాతర మహోత్సవలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. జాతరలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఎడ్ల అంగడి, మరియు కుస్తీ పోటీలు నిర్వహిస్తారు. ఈ జాతర లో వివిధ గ్రామాలనుండి కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొంటారు. ఈ జాతరలో భాగంగా 3వరోజునా జాతర కమిటీ వారిచే నిర్వహించే కుస్తీ పోటీలకు వివిధ రాష్ట్రలనుండి పాహేల్వానులు (మల్లాయోధులు ) కుస్తీ లో పాల్గొంటారు.పోటీలలో పాల్గొని గెలిచినా వారికీ తగిన ప్రోత్సాహంతో వారిని జాతర కమిటీ సభ్యులు సన్మానం చేస్తారు. అలాగే ప్రతి సారి జాతరలో ఎలాంటి అవాంఛనియ ఘటనలు జరగకుండా పోలీసు వారు బందోబస్త్ ను ఏర్పాటు చేస్తారని,గ్రామం



చుట్టుపక్కల నుండి మాత్రమే కాకుండా వివిధ రాష్ట్రాలనుండి ప్రజలు పాల్గొని ఆశీస్సులు పొందుతారని ఉత్సవ కమిటీ అధ్యక్షులు యం. డి. యూనిస్ ఖాన్ తెలిపారు.

# ఇంద్రేశం మున్సిపాలిటీ బీఆర్ఎస్ దే

- రామేశ్వరం బండ మాజీ సర్పంచ్ అంతి రెడ్డి



**పటాన్ చెరు, జనవరి 30, (సిరి న్యూస్) :** ఇంద్రేశం మున్సిపాలిటీ లో తమ బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగుర వేస్తుందని, రామేశ్వరం బండ మాజీ సర్పంచ్ అంతి రెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు ఆయన 6 వ వార్డు నుంచి తన నామినేషన్ దాఖలు చేసిన తర్వాత విలేకరుల తో మాట్లాడారు. బూటకపు హామీల తో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఇంకా ఎన్నో హామీలు నెరవేర్చ లేదన్నారు. ప్రజలు మళ్లీ బి ఆర్ ఎస్ పార్టీ ఎప్పుడెప్పుడు అధికారంలోకి వస్తుందా అని ఎదురు చూస్తున్నారని అన్నారు. తమ గ్రామానికి చెందిన నాలుగు వార్డు సభ్యుల ను బి ఆర్ ఎస్ పార్టీ తరపున గెలుచుకోవడం ఖాయమని అన్నారు. తమ గ్రామానికే చైర్మెన్, వైస్ చైర్మన్ పదవులు వచ్చేందుకు ప్రయత్నం చేస్తానని చెప్పారు. ఒకప్పటి తమ గ్రామానికి నేటి గ్రామానికి ఎంతో తేడా ఉందని అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం ద్వారా నే తమ గ్రామం అభివృద్ధి చెందినట్లు చెప్పారు. ఎం ఎల్ ఏ గూడెం మహిపాల్ రెడ్డి సహాయ సహకారం తో గ్రామాన్ని అభివృద్ధి పథం లో నడిపించినట్లు అంతి రెడ్డి తెలిపారు.

# రేణుక శ్రీనివాస్ గౌడ్ భారీ ర్యాలీతో నామినేషన్



**సదాశివపేట. జనవరి 30. (సిరి న్యూస్) :** శుక్రవారం నాడు 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి రేణుక శ్రీనివాస్ గౌడ్ వార్డు ప్రజలతో కలిసి ర్యాలీగా నిర్వహించుకుంటూ బాణసంచా పేలులతో, దర్గాలో పూజలు నిర్వహించి, కాంగ్రెస్ దుంధాం ఆట పాటలతో, డీజే పాటలతో డ్యాన్సు్లు నిర్వహించుకుంటూ నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎనిమిదవ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్, శ్రీనివాస్ గౌడ్ అనుచరులతో కలిసి వార్డు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అపర్ణ శివరాజ్ పాటిల్ నామినేషన్



**సదాశివపేట. జనవరి 30 (సిరి న్యూస్) :** 26వ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థిగా అపర్ణ శివరాజ్ పాటిల్ నామినేషన్ కార్యక్రమంలో సదాశివపేట మున్సిపల్ ఎన్నికల అబ్జర్వర్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి, సపనదేవ్, టిఆర్ఎస్ నాయకులు చింత సాయినాథ్, ఆత్మకూరు నగేష్, శివరాజ్ పాటిల్ , అమరేందర్ రెడ్డి, 26వ వార్డు సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంతకుముందు స్థానిక బసవేశ్వర మందిరంలో నామినేషన్ పత్రాలను పూజా కార్యక్రమం నిర్వహించి అక్కడి నుండి బసవేశ్వర చౌక్ వరకు ర్యాలీగా వెళ్లి నామినేషన్ సమర్పించడం జరిగింది...

# జాతిపితకు ఎమ్మెల్యే జీఎంఆర్ ఘన నివాళులు



**పటాన్ చెరు, జనవరి 30 (సిరి న్యూస్) :** జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించు కొని శుక్రవారం పటాన్ చెరు డివిజన్ పరిధి లోని గాంధీ థీమ్ పార్కులో ఉన్న గాంధీ మహాత్ముడి కాంస్య విగ్రహానికి పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. భవిష్యత్తు తరాలకు మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను అందించాలన్న లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులతో మహాత్ముడి విగ్రహాలు ఏర్పాటు చేశామని తెలిపారు. పటాన్ చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఎం డీ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మాదిరి ప్రిథ్వీరాజ్, పట్టణ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.